# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 282 | బుధవారం 08-10 -2025 | పేజీలు : 12 | వెల-3




# కాంగ్రెస్‌లో మాటల యుద్ధం

కాంగ్రెస్‌లో మాటల యుద్ధం ప్రారంభమైంది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వాఖ్యలు జిల్లాలో రాజకీయవేడిని రాజేస్తున్నాయి. మంత్రి పొన్నం చేసిన వాఖ్యలు ఆయన మెడకే కాకుండా మరో మంత్రి వివేక్ వెంకటస్వామికి కూడా చుట్టుకుంటున్నాయి. ఒక సమావేశానికి ఆలస్యమయ్యాడన్న కారణంతో మంత్రి పొన్నం ప్రభాకర్ 'మనకు టైమంటే తెలుసు...జీవితమంటే తెలుసు...దున్నపోతు వానికేమి తెలుసు' అంటూ వ్యాఖ్యలు చేశారు.

2లో



# తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై ద ృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు.

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం
- చేయాలని ఆదేశం

2లో

# కల్తీ కిక్కులో కొత్త కోణం

2లో



**నకిలీ డిస్టిలరీ ఏర్పాటుకు వైసీపీ టైంలోనే జనార్ధన్ యత్నాలు**
**వైసీపీ హయాంలోనే సన్నాహాలు.. సొంత బార్‌లో ఐదు కోట్లు నష్టం**
**పూడ్చుకోవడానికి అడ్డదారులు.. దక్షిణాఫ్రికాకు పరార్!**
**సోదరుడు సహా ముగ్గురి అరెస్టు.. కాకినాడ ల్యాబ్‌కు 'నకిలీ' నమూనాలు!**

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన్ సొంత బార్ నడుపుతూ అప్పులఊబిలో కూరుకుపోయాడా? అందులో నుంచి బయటపడడానికి 'సొంతంగా' మద్యం తయారు చేసేందుకు సిద్ధమయ్యాడా? ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీ ప్లాంట్ కోసం వైసీపీ హయాంలోనే సన్నాహాలు మొదలుపెట్టాడా?... అంటే అవుననే ఎక్సైజ్ వర్గాలు సమాధానం ఇస్తున్నాయి. ఇబ్రహీంపట్నంలోని బార్ నుంచి సరుకు సీజ్ వరకు జరిగిన ప్రక్రియపై ఎక్సైజ్ డీసీ ఎస్.శ్రీనివాసరావు, ఈఎస్ కె.శ్రీనివాసరావు ఒక నివేదికను తయారు చేశారు. దానిని మంగళవారం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి పంపారు. ఎక్సైజ్ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం.. కరోనా సమయంలో జనార్ధన్ బాగా అప్పులపాలయ్యారు.

# తీన్మార్ మల్లన్నకు హైకోర్టులో ఊరట..

2లో






స్థానిక సంస్థల ఎన్నికలు కొనసాగుతాయా... రిజర్వేషన్లు ఉంటాయా.. రద్దు చేస్తారా.. కొత్త రిజర్వేషన్లు లేదా పాత రిజర్వేషన్లను కొనసాగిస్తారా ఇలా అనేక ప్రశ్నలతో గ్రామాల్లో ఎవరు కలిసినా చర్చలు జరుగుతున్నాయి. స్థానిక ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధమైన ఆశావహులు, పార్టీల నేతలు బుధవారం హైకోర్టు ఇచ్చే తీర్పుపైనే దృష్టిపెట్టారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న 23 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, జడ్పీ చైర్మన్, మండల పరిషత్ చైర్మన్, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ప్రకటించింది. సుప్రీంకోర్టు గతంలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాట వద్దని ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన రిజర్వేషన్లు 67 శాతం దాటిపోయాయి. దీనిపై కొందరు సుప్రీంకోర్టు, మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు పిటిషన్ కొట్టివేస్తూ హైకోర్టులో తేల్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో బుధవారం హైకోర్టు ఎలాంటి తీర్పునిస్తుందనే ఉత్కంఠ నెలకొంది.

# 16న శ్రీశైలానికి ప్రధాని మోదీ



- భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష
- హెలీప్యాడ్, శివాజీ స్ఫూర్తి కేంద్రం పరిశీలన
- ప్రధాని రాకతో శ్రీశైలానికి మరింత వైభవం: పీవీఎన్ మాధవ్

# నారావారిపల్లెలో మంత్రి లోకేశ్... బాబాయికి ఘన నివాళి



నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నారావారిపల్లెలో సంవత్సరీకం... పాల్గొన్న మంత్రి నారా లోకేశ్ స్మృతివనం వద్ద బాబాయికి నివాళులు అర్పించిన వైనం హాజరైన నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్న టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

# విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు...

- ఈ నెల 9న జరగాల్సిన జగన్ విశాఖ పర్యటనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- అదే రోజు నగరంలో మహిళల వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్
- మ్యాచ్ బందోబస్తు కారణంగా సిబ్బంది కొరత అని వెల్లడి
- జగన్ పర్యటనతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన



పల్లె వెలుగు

బుధవారం 07-10 -2025

# కాంగ్రెస్‌లో మాటల యుద్ధం

దీనిపై లక్ష్మణ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. 'పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడడం నాకు రాదు...దళితుల కుటుంబంలో పుట్టడం నా తప్పా...ఆయన నన్నే కాదు మా జాతినందరిని అవమానించారు. 24 గంటల్లోగా జరిగిన దానికి ఆయన క్షమాపణ చెప్పక పోతే జరుగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి'... అంటూ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హెచ్చరించారు. తనను అవమానపరిచే విధంగా మాట్లాడిన సమయంలో అక్కడే ఉన్న దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి దానిని ఏ మాత్రం ఖండించక పోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మొదటి నుంచి మాదిగ సామాజిక వర్గాన్ని వివేక్ వ్యతిరేకిస్తూ వస్తున్నారని, తాను మంత్రి కావడం ఆయనకు ఇష్టం లేదు.. నేను వస్తానంటే ఆయన వెళ్లిపోతానంటున్నారు.. అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. మంత్రుల తీరును తాను సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గే, మీనాక్షి నటరాజన్ ద ృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.

**తీవ్రంగా పరిగణించిన సామాజికవర్గం** మంత్రి అడ్లూరికి జరిగిన అవమానాన్ని మాదిగ సామాజిక వర్గం తీవ్రంగా పరిగణిస్తోంది. మంత్రికి మద్దతుగా పలు చోట్ల మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కరీంనగర్ తెలంగాణ చౌక్, చిగురుమామిడి మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కరీంనగర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే తమ ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు.

**మంత్రుల మధ్య సమన్వయ లోపం** జిల్లాలో ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య సఖ్యత కొరవడింది. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శ్రీధర్‌బాబుకు సన్నిహితుడు కావడంతోనే శ్రీధర్‌బాబుకు వ్యతిరేకవర్గమైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జీరి?ంచుకోలేక పోతున్నారని మాదిగ సామాజికవర్గ నేతలు ఆరోపిస్తున్నారు. ఆ నేపథ్యంలోనే అసహనంతో ఇలా ప్రవర్తిస్తున్నారని వారంటున్నారు.

**ఆందోళనలో స్థానిక నాయకులు** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ వివాదం తలెత్తడం పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సెప్టెంబరు 17న ప్రజా పాలన దినోత్సవం సందరరేగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కరీంనగదర్ జిల్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జీరి?ంచుకోలేక పోతున్నాడని, ఆయన ఈ విషయాన్ని బాహటంగానే వ్యక్తం చేసిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ముగ్గురు మంత్రుల మధ్య వివాదంతో జిల్లాలో పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పీసీసీ సర్దుబాటు చర్యలు**

మొదట ఈ వ్యవహారాన్ని చిన్న విషయంగానే భావించిన టీపీసీసీ జరుగుతున్న నష్టాన్ని గమనించిన తర్వాత సర్దుబాటు చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఈ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ ఇది ఇంటి సమస్య అని, త్వరలోనే పరిష్కరించుకుంటామని వ్యాఖ్యానించారు. శ్రీధర్‌బాబుతోనూ ఈ విషయం మాట్లాడినట్లు సమాచారం. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్‌స్వామి క్షమాపణలు చెప్పాల్సిందేనని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. 24 గంటలు వేచి చూసిన తర్వాత తమ ఆందోళనలు ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు.

# 'స్థానిక'ంలో ముందుకేనా?

జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీలు 260 సర్పంచులు 2,268 వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణపై బీసీ రిజర్వేషన్లపై కోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. దానికనుగుణంగా ఈనెల 9న మొదటగా ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయనున్నది. రిజర్వేషన్లు ఎలా ఉన్నా ఆశావాహులు రెండు విధాలుగా సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కొత్త రిజర్వేషన్లు, పాత రిజర్వేషన్లు రెండిటిని ద ృష్టిలో పెట్టుకొని ఎంపికకు కసరత్తు చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. రిజర్వేషన్లలో 12 జడ్పీటీసీ స్థానాల్లో ఎస్టీలకు ఒకటి, ఎస్సీలకు మూడు, బీసీలకు ఐదు, జనరల్ మూడు స్థానాలను కేటాయించారు. జడ్పీ చైర్మన్ ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేశారు. 123 ఎంపీటీసీ స్థానాల్లో ఎస్టీలకు 7, ఎస్సీలకు25, బీసీలకు 56, జనరల్ 35 స్థానాలను కేటాయించారు. ఎంపీపీల రిజర్వేషన్లలో రుద్రంగి ఎస్టీ జనరల్, ముస్తాబాద్ ఎస్సీ మహిళ, కోనరావుపేట ఎస్సీ జనరల్, వేములవాడ రూరల్ ఎస్సీ జనరల్, ఇల్లంతకుంట బీసీ మహిళ, బోయినపల్లి బీసీ మహిళ, గంభీరావుపేట, వేములవాడ అర్బన్, ఎల్లారెడ్డిపేట బీసీ జనరల్, వీర్నపల్లి మహిళా జనరల్, చందుర్తి, తంగళ్ళపల్లి జనరల్ రిజర్వ్ చేశారు. 260 సర్పంచ్ స్థానాల్లో ఎస్టీలకు 30, ఎస్సీలకు53, బీసీలకు 101, జనరల్ 76 స్థానాలను కేటాయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో సహా సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు..జిల్లాలో పరిషత్ ఎన్నికలకు సంబంధించి 12 జడ్పీటీసీలు, 123 ఎరిపీటీసీ స్థానాలకు సంబంధించి 712 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నరు. జిల్లాలో 260 గ్రామపంచాయతీలు, 2268 వార్డు సభ్యులు ఉండగా 1734 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబందించి 200 మంది ఓటర్లు ఉన్నవరకు 1,734 పోలింగ్ కేంద్రాలు, 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు, 650 ఓటర్ల వరకు ఉన్న పంచాయతీల్లో 76 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేశారు. 200 మంది ఓటర్లు ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి ఒక పోలింగ్ అధికారి ఉంటారు. 201 నుంచి 400 వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 వరకు ఉంటే ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించారు. జిల్లాలో గ్రామపంచాయతీ, జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించి వేరువేరుగా ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం .జిల్లాలో ఓటర్లు 3 లక్షల 53 వేల 351 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 1,70,772 మంది, మహిళలు 1,82,559 మంది ఉన్నారు. ఇందులో పురుషుల కంటే మహిళా ఓటర్లు 11,787 మంది అధికంగా ఉన్నారు.

# సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై మరింత అవగాహన పెంచాలి..!

**డేటా ఎంట్రీ పూర్తి స్థాయి లో చేయండి...**

**ఈ నెల 10- 11 వ తేదీ లలో కడప నగరం కళాక్షేత్ర ప్రాంగణం లో సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాల ప్రదర్శన మరియు సేల్స్ కార్యక్రమ నిర్వహణ**

**విసి కానరేన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

వై ఎస్ ఆర్ కడప,చీఫ్ బ్యూరో అక్టోబర్ 07 :ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీపై ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందు కెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. జిల్లాలో "సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్" పై చేస్తున్న అవగాహన కార్యక్రమాల అమలు తీరు పై మున్సిపల్ కమిషనర్లు,ఎం పి డి ఓ లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం రాత్రి వీసీ కానరేన్స్ ద్వారా సమీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్,జిఎస్టీ జాయింట్ కమిషనర్,జిల్లా సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి. సుమతి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. 4 వారాల షెడ్యూల్ ను సవివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రతి రోజు చేసిన కార్యక్రమాలపై డేటా ఎంట్రీ ఖచ్చితంగా చేయాలని,ఈ కార్యక్రమం పై శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు.ఇంటింటికి వెళ్ళి జిఎస్టీ తగ్గింపు, తగ్గింపు వలన సేవింగ్స్ గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు..షెడ్యూలు ప్రకారం అన్ని శాఖలు జీఎస్టీ తగ్గింపు పై ప్రణాళికా ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జీఎస్టీ ఛాంపియన్లు ఎప్పటికప్పుడు షెడ్యూల్స్, డాక్యుమెంటేషన్ (ఎస్.జి .ఎస్.ఎస్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్)యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాలు కంపెనీల అసోసియేషన్ ల వారితో మైదుకూరు,కడప, ప్రొద్దుటూరు,బద్వేలు,పులి వెందుల,జమ్మల మడుగు ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన నిమిత్తం ప్రదర్శన ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..ఎం పి డి ఓ లు,మునిసిపల్ కమిషనర్ లు సూపర్ జి ఎస్టి– సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నకు ఒక నోడల్ అధికారి ని నియమించాలన్నారు.ఈ నెల 10 మరియు 11 వ తేదీ లలో కడప కళా క్షేత్ర ప్రాంగణం లో సూపర్ జి ఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాల ప్రదర్శన మరియు సేల్స్ కార్యక్రమ నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధింత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు..ఈ నెల 9 న అన్ని పి హెచ్ సి లలో కార్యక్రమ నిర్వహణ ను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారుజిఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, జిల్లా వైద్య శాఖ అధికారి నాగరాజు,డ్వామా, డిఆర్డిఏ పిడి లు ఆదిశేషారెడ్డి, డా.రాజ్యలక్ష్మి,డిఈఓ శంషుద్దీన్,జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్,తదితర అధికారులు పాల్గొన్నారు



# తీన్మార్ మల్లన్నకు హైకోర్టులో ఊరట..

**ఇటీవలే తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించిన మల్లన్న స్థానిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని వినతి మల్లన్న అభ్యర్థనను పరిశీలించాలని ఈసీకి**

## హైకోర్టు ఆదేశం

ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన పార్టీ గుర్తింపు, గుర్తుకు సంబంధించిన అభ్యర్థనను పరిశీలించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న మల్లన్నకు ఊరట లభించినట్లయింది.

ఇటీవల తాను స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి గుర్తింపునిచ్చి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుర్తును కేటాయించాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు తగిన నిర?యం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది.

తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని తాజ్ క ృష? హోటల్‌లో 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎరుపు, ఆకుపచ్చ రంగుల జెండా మధ్యలో పిడికిలి, కార్మిక చక్రం, వరి కంకులతో పార్టీ పతాకాన్ని రూపొందించారు. 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాలను జెండాపై ముద్రించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో పార్టీ గుర్తింపు, గుర్తు కేటాయింపునకు గల అవకాశాలను ఎన్నికల సంఘం పరిశీలించనుంది.

# తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర?యం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# కల్తీ కిక్కులో కొత్త కోణం

ఇబ్రహీంపట్నం బార్ నష్టాల్లో కూరుకుపోయింది. రూ. ఐదు కోట్లు నష్టపోయారు. దీంతో నకిలీ డిస్టిలరీ ఏర్పాటుచేసి డబ్బులు సంపాదించాలని ఆలోచించారు. బార్ ఉన్న ప్రాంతానికి సమీపంలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని నెమ్మది నెమ్మదిగా పరికరాలను అమర్చడం మొదలుపెట్టారు. గతంలో జనార్దన్ దక్షిణాఫ్రికాలో నకిలీ మద్యం వ్యాపారం చేశారు. ఆ అనుభవంతోనే మినీ డిస్టలరీ ఏర్పాటుకు పూనుకున్నారు. జనార్దన్ తెలుగుదేశం నాయకుడిగా స్థానికంగా చలామణి అయినప్పటికీ వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలతో మంచి సంబంధాలు నడిపారు. ప్రస్తుతం పరారీలో ఉన్నారు. జనార్దన్ సోదరుడు జగన్మోహనరావుతోపాటు బార్‌లో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన బాదల్ దాస్, ప్రదీప్ దాస్ అనే ఇద్దరిని భవానీపురం ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారిని ఆరో మెట్రోపాలిటన్ కోర్టులో మంగళవారం హాజరుపరచగా, కోర్టు 17వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం వారిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.నకిలీ మద్యాన్ని ములకలచెరువు నుంచి ఇబ్రహీంపట్నం తీసుకురావడం, ఇక్కడ విక్రయించడం వంటి పనులు ప్రదీప్ దాస్, బాదల్ దాస్ చేసేవారు. ములకలచెరువు నకిలీ సరుకును.. బార్ మూసివేశాక మద్యం కోసం వచ్చేవారికి విక్రయించేవారని అధికారులు గుర్తించారు. ఇదే విషయాన్ని జగన్మోహనరావు వాంగ్మూలంలో పేర్కొన్నట్టు తెలిసింది. జనార్దన్ దక్షిణాఫ్రికాలో ఉన్నట్టు కొందరు.. హైదరాబాద్‌లోఉన్నారని మరికొంతమంది చెబుతున్నారు. కాగా ఇబ్రహీంపట్నంలో గోదాము నుంచి స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం నమూనాలను కాకినాడ రీజనల్ ఎక్సైజ్ ల్యాబ్(ఆర్ఈఎల్)కు పంపాలని అధికారులు నిర?యించారు.

# అమరావతిలో భూసేకరణ అమలులోకి

తొలిదశలో ఎంత మేర భూముల సేకరణకు నోటిఫికేషన్ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ధరల ప్రాతిపదికనే పరిహారం ఇచ్చేలా నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. మరోవైపు, తమ సమస్యలు పరిష్కరించాకే ఈ విషయంలో ముందుకు వెళ్లాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రైతులు అంటున్నారు. వైసీపీ హయాంలో 1,900 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ల రద్దుపై కొంతమంది కోర్టుకు వెళ్లారని.. ఆ అంశం ఇంకా కోర్టులో ఉండగా కొత్తగా భూసేకరణ నోటిఫికేషన్ ఎలా ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రత్యేక ప్రాజెక్టుల కోసం ఎస్పీవీ** అమరావతి రాజధానిలో ప్రత్యేక ప్రాజెక్టుల అభివ ృద్ధి, అమలు, ఆపరేషన్, నిర్వహణకు సంబంధించి స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ)ని ఏర్పాటు చేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ వంతెన, స్పోర్ట్స్ సిటీ, రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, రోప్‌వే, ఇన్నర్ రింగ్‌రోడ్డుతోపాటు ప్రభుత్వం, సీఆర్‌డీఏ ఆమోదించిన ప్రాజెక్టులను ఎస్పీవీ ద్వారా చేపట్టనున్నారు.

# పోటీకి టీడీపీ దూరం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయరాదని తెలుగుదేశం పార్టీ నిర?యించింది. పోటీకీ పార్టీ శ్రేణులు సమాయత్తంగా లేరన్న ఉద్దేశంతో ఈ నిర?యం తీసుకుంది. ఈ ఉప ఎన్నికల్లో ఏ పార్టీకీ మద్దతు ఇవ్వరాదని కూడా నిర?యం తీసుకున్నారు. మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి ఈమేరకు నిర?యం తీసుకున్నారు. జాతీయ స్థాయి కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నందున బీజేపీ కోరితే జూబ్లీహిల్స్‌లో మద్దతు విషయం ఆలోచిద్దామని చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వాన్ని అందించేవారికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని టీటీడీపీ నాయకులకు స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత కమిటీల నియామకాలు పూర్తిచేసుకుని కార్యక్రమాలు పెంచాలని పిలుపునిచ్చారు. 'తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదుగుదాం.. ఇందుకోసం సంస్థాగతంగా బలోపేతం కావడం ముఖ్యం.. అన్ని స్థాయుల్లో కమిటీలను పూర్తిచేయండి. ఎప్పటికప్పుడు నేను కూడా దిశానిర్దేశం చేస్తా..' అని చంద్రబాబు అన్నారు. ఇప్పటికే కసరత్తు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తిచేయాలని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షునితో పాటు స్టేట్ కమిటీని నియమించాలన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వం చేసినట్లు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందిస్తే.. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీలో చురుగ్గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. ఆ నియామకం ఆలస్యం అయ్యేలా ఉంటే... ఈలోపు ముఖ్య నాయకులతో రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

# విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు...

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందరరేగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల ద ృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర?యించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర?యాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నించి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## 16న శ్రీశైలానికి ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16న శ్రీశైలం పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ప్రధాని పర్యటన స్పెషల్ అధికారి వీరపాండియన్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు, పోలీసు ఉన్నతాధికారులు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సున్నిపెంట హెలీప్యాడ్ పరిసరాలను, శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడినుంచి మల్లికార్జునస్వామి ఆలయం ఎదురుగా గంగాధర మండపం వద్దకు చేరుకుని ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లపైనా ఆరా తీశారు. మోదీ సున్నిపెంట హెలీప్యాడ్ నుంచి రోడ్డుమార్గాన శ్రీశైలానికి రానున్నారు. దీంతో ఈ రహదారికి మరమ్మతులు వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు.

# భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైల పర్యటనను విజయవంతం చేద్దాం.

## తన ఆహ్వానం మన్నించి శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనంకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ప్రముఖ శైవక్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటై భూ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను తన ఆహ్వానం మేరకు దర్శనం చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం వస్తున్నారని తన ఆహ్వానం మన్నించి శ్రీశైలం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు మేడా మురళీధర్, రేఖా గౌడ్ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు.

దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలుకగా, అర్చకులు, వేదపండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, చైర్మన్ రమేష్ నాయుడు, సభ్యులు మేడా మురళి, రేఖలకు స్వామి, అమ్మ వార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం, స్వామి, అమ్మవార్ల చిత్రపటంలు అందించి ఆశీర్వదించారు. శ్రీశైలంలోనే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్, శ్రీశైలదేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, తదితర జిల్లా ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయముతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటనను విజయవంతం చేద్దాం అని కోరారు. ఇప్పటికే అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి శ్రీశైల పర్యటనవిజయవంతంపై సమీక్షా చేశారని, తిరుమల తిరుపతి దేవస్థానంలా శ్రీశైల దేవస్థానంను కూడా అభివ ృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలనీ, ప్రధానమంత్రి ద్వారా శ్రీశైల దేవస్థానంకు సహాయ సహకారం, నిధులు కోరుదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసిన తాలూకా నూతన సీఐ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కర్నూలు అర్బన్ తాలూకా సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తేజమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయన ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు..ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని కేసులు, సమస్యల పై చర్చించారు..అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ నాగరాజు సీఐ తేజమూర్తిని ఆదేశించారు...

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై లాయర్ రాకేష్ కిషోర్ బూట్ విసిరి దాడికి పూనుకోవడం హేయమైన చర్య.

## ఈ దుశ్చర్యను ఖండించిన నంద్యాల ముస్లిం జేఏసి.



0ం**పల్లె వెలుగు నంద్యాల.** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సాక్షి గా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామక ృష? గవాయ్ పై మత చాందస న్యాయవాది వివక్ష కోల్పోయి బూటుతో దాడి చేయడం న్యాయవ్యవస్థ పై దాడి అని, కేంద్రంలోని బీజేపి ప్రభుత్వ అలసత్వం, మతతత్వం దేశవ్యాప్తంగా ఇలాంటి దుశ్చర్యలకు నాంది కావడం విచారకరం అని సీజే గవాయ్ పై దాడిని నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. కమిటి కో కన్వీనర్ మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో జేఏసి గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్ (జమాఅతె ఇస్లామి), బాబా ఫక ృద్దీన్ (ఇన్సాఫ్), ఎజాజ్ హుసేన్ (ఎస్డిపిఐ) మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై దాడీని ప్రజాస్వామ్య లౌకిక ప్రియులు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. ఇలాంటి చర్యలు మన దేశ ప్రతిష్టను దిగజార్చుతున్నాయని , ఈ దూకుడుకు దేశం మీద గౌరవం లేని వ్యవస్థలో పోషించబడే వ్యక్తులే కారణం అన్నారు. అత్యున్నత వ్యవస్థ అధిపతులైనా దేశాధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎస్.సి లని వారి స్థాయి దిగజార్చే ప్రయత్నం సర్వ సాధారణం అయిపోయింది, అదే ఓ ముస్లిం చేసి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది అని జేఏసి నాయకులు దేశ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు. ఇలాంటి మత చాందస్తం ప్రమాదకరమైనది ఇలాంటి సంఘటనలు దేశ ప్రేమికులకు, మేధావులకు ఆందోళన కలిగిస్తున్నాయని ముస్లిం జేఏసి ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి సంఘటనను తీవ్రంగా ఖండించారు.

# కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి.



## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎం.డి. ఫరూక్.

**పల్లె వెలుగు నంద్యాల.** క ృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు క్రమశిక్షణతో క ృషి చేస్తే జీవితంలో ఎత్తైన స్థాయికి ఎదగడం సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎం.డి. ఫరూక్ అన్నారు. మంగళవారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి ఫరూక్, వాల్మీకి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి "ఆదికవి"గా మానవజాతికి చిరస్మరణీయమైన రామాయణాన్ని రచించారని గుర్తు చేశారు. ఆయన జీవితం, ధర్మబోధనలలో నిగూఢమైన మానవతా విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ మాత్రమే కాకుండా, జీవన విధానానికి మార్గనిర్దేశం చేసే సాహిత్య కావ్యమని అన్నారు. నారద మహర్షి సూచనలతో అడవిలో నివసిస్తూ వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించారని, ఆయన రచనలో ప్రతిఫలించిన ధర్మం, నైతికత, సత్యం, న్యాయం వంటి విలువలు సమాజ నిర్మాణానికి పునాది వేశాయని వివరించారు. యువత వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని క ృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. అంతకుముందు వాల్మీకి సంఘాల నాయకులు గోవింద నాయుడు, బోయ రామక ృష?, కాశన్న, వెంకటేశ్వర్లు, గుర్రప్ప, లాలు తదితరులు వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన సేవలపై ప్రసంగించి ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు.





# రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన న్యాయవాది రాకేష్ కిషోర్. దేశద్రోహం కేసు నమోదు చేయాలి. సిపిఐ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ న్యాయ వ్యవస్థను బెదిరింపు ధోరణికి పాల్పడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయిపై సనాతం పేరుతో బూటు విసిరిన మతోన్మాది న్యాయవాది రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో సంజీవనగర్ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమిని శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి మురళీధర్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. డి.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి హరినాథ్, సిపిఐ నాయకులు ధనుంజయుడు, జిలాని భాష, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్.సుశీలమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి. మురళీధర్ మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ జరగని అనూన్య సంఘటన సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి సనాతనం పేరుతో న్యాయవాదికి రాకేష్ కిషోర్ బూటు విసరడము రాజ్యాంగ సంస్థలను అవమానపరచడం న్యాయవ్యవస్థను బెదిరించడం లక్ష్యంగా ప్రణాళికతో కూడిన దాడి ప్రయత్నమనమని అన్నారు. దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ రాజ్యాంగానికి కించపరిచే విధంగా ప్రయత్నిస్తున్న సనాతనం పేరుతోదాడికి పాల్పడ్డ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడులు చేసే స్థాయికి పిచ్చి ముదిరిందని దాడికి పాల్పడ్డ మతోన్మాది రాకేష్ కిషోర్ ను దేశద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని కోరారు . హేతువాదులు ప్రజాతంతావాదులంతా సనాతన వాదుల దురాగతాలను తీవ్రంగా ఖండించాలని పై నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగార్జున, మున్నా, నబిసా, రవి, సుభాను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# "నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎన్ ఎం డి ఫిరోజ్."



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణం 14వ వార్డు లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఎం డి ఫిరోజ్ లబ్ధిదారులకు తన చేతులా మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ "క్యూ ఆర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పౌర సరఫరా వ్యవస్థలో పూర్తిస్థాయి పాదదర్శకత ను తీసుకువస్తాయన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిత్యావసర సరుకులు సరళంగా, నేరుగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా లభిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివ ృద్ధి పనులను సమర్థవంతంగా, సమయానికి చేపడుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆహార భద్రతను బలోపేతం చేస్తాయని భవిష్యత్తులో ప్రతి లబ్ధిదారుడు సులభంగా తన కార్డు ద్వారా సరుకులు పొందేలా కూటమి ప్రభుత్వం సాంకేతికతను మరింత విస్తరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు బిల్లును ఉపసంహరించాలని, 8గంటల పనివిధానాన్ని కొనసాగించాలని నిరసన.




**పల్లె వెలుగు నంద్యాల.** పరిశ్రమలు మరియు ఫ్యాక్టరీల్లో 8 గంటల పని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదించటాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్ లో నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు,పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, నాయకులు సుబ్బారావు, జైలాన్ లతో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, కె. మహమ్మద్ గౌస్, వ్య. కా. సం. జిల్లా నాయకులు నరసింహ నాయక్, రైతు సంఘము జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలు రద్దుచేసి 4 లేబరు కోడ్ లను ఆమోదించింది. కోడ్ లు అమలుచేయాటంలో భాగంగానే మన రాష్ట్ర ప్రభుత్వం పనిగంటల పెంచి కార్మికులు శ్రమను యాజమాన్యాలు మరింత దోచుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు.ఎక్కువ సెలవులు పొందే విధంగా ఈ సవరణలు చేస్తున్నామని చెప్పటం కార్మికులను మోసగించటానికే, కర్నాటక బీజేపీ ప్రభుత్వం మొదటగా 2023లో ఫ్యాక్టరీల చట్టానికి సవరణలు చేసి పని గంటలు రోజుకి 12 చేసిందని తెలిపారు. వారానికి 48 గంటల పని కొనసాగుతుందని, వారంలోపే 48 గంటలు పూర్తయితే మిగతా రోజులు వేతనంతో కూడిన సెలవు దినాలుగా పరిగణించబడతాయని చెప్పింది. గుజరాత్ లో బీజేపీ ప్రభుత్వం 2025 జూల్కెలో 12 గంటల పని దినం బిల్లు పాస్ చేసిందని, అదేవిధంగా రాష్ట్రంలో టీడీపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా నేరుగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టటాన్ని వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ప్రపంచం అంతా ఆమోదించిన 8 గంటల పని, 8 గంటలు కుటుంబం, సామాజిక కార్యక్రమాలు, 8 గంటలు విశ్రాంతి పద్ధతిని మార్పు చేయటాన్ని వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో మరింత ఉద ృతం చేస్తామని హెచ్చరించారు.


# సర్వోన్నత న్యాయమూర్తిపై దాడి దిగ్భ్రాంతికరం ప్రతి భారతీయుడు ఖండించాలి



**పోరుమామిళ్ల అక్టోబర్ 7 (పల్లె వెలుగు )** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావుఈ రోజు సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై ఒక న్యాయవాది దాడి ప్రయత్నం చేయడమంటే ఇది దేశానికి తీవ్ర తలవంపులు కలిగించే సంఘటనని, జ్యుడిషియరీపై దాడి అంటే రాజ్యాంగంపై దాడేనని ఇలాంటి చర్యలు దేశ ప్రతిష్టకు అవమానకరమే గాక దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని, రాజ్యాంగానికి పొంచి ఉన్న ముప్పని ఇది భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘటన జరగడం దురద ృష్టకరమని ముఖ్యంగా జస్టిస్ గవాయ్ రాజ్యాంగవాది, రేషనల్ థింకర్గా పేరుగాంచినవారు. ఇలాంటి ఘటనలు డెమాక్రసీని బలహీనపరుస్తాయని దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి నగరలోని మహర్షి ఆలయాన్ని నాయకులు సందర్శించి నివాళులర్పించారు

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆక్టోబర్ 7** ఆదోని పట్టణంలో మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి నాయకులు వాల్మీకి నగర్ లోని మహర్షి సందర్శించి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటి నాయుడు ఇతర నాయకులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆదర్శముతో నేటి వాల్మీకులు విద్యారంగంలో రాణిస్తున్నారని వారన్నారు అయితే ఇతర రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారు మన రాష్ట్రంలో మాత్రం వాల్మీకులు బీసీ ల గా మిగిలిపోయారన్నారు



# భవిష్యత్ తరాలకు శ్రీరామచరితను అందించిన మహర్షివాల్మీకి.

## వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో వినిపిస్తా.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల.** భవిష్యత్ తరాలకు ఆదర్శ మూర్తి శ్రీరామచరిత్రను అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి అని, వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రస్తావించి వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చేలా క ృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామం పోలేరమ్మ గుడి సమీపంలో మండల వాల్మీకి సంఘం సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చరిత్ర నేటితరం వారు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, ఆదర్శ మూర్తి శ్రీ రాముడు చరిత్రను భవిష్యత్తుతరాలకు అందించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు, వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చాలని తాను పార్లమెంట్ వేదిక ద్వారా మీకోసం పనిచేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం సున్నిపెంట పోలేరమ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ పక్కీరప్ప, దాసరి మల్లికార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు గడువు పొడిగింపు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 7 :** ప్రభుత్వం ఈ పంట నమోదు గడువును అక్టోబర్ 25 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఏ కోడూరు పెద్ద దేవలాపురం గ్రామాలలోని వరి పంటను ఏవో పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ఈ పంట డిజిటల్ సర్వే నమోదు గడువును ఈ నెల అక్టోబర్ 25 వరకు పొడిగించాలని మండలంలో ఈ ఖరీఫ్ లో 29,268 ఎకరాలు వివిధ పంటలు సాగు చేయగా ఇప్పటివరకు 29036 ఎకరాలు 98% పంట నమోదు పూర్తయిందని ఈ పొడిగింపు వల్ల ఇప్పటివరకు మిగిలిపోయిన రైతులందరూ తప్పనిసరిగా తమ పంటల వివరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు ఏవో సూచించారు.

**జీవ శిలీంద్ర నాశకం లేదా జీవ శిలీంద్ర నాశకాలు** శిలీంద్ర వ్యాధులను నియంత్రించడానికి శిలీంద్రాలు మరియు బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులను ఉపయోగించే ఒక కేంద్రీయ పద్ధతి ద్వారా ట్రైకో డెర్మావిరిడి ట్రైకోడెర్మా ఆర్జీ యానం మరియు సూడోమోనాస్ ఫ్లోరోసియన్స్ వంటి సూక్ష్మజీవులను బయో ఫంగీసైడులుగా ఉపయోగించిన వివిధ పంటల్లో సోకిన తెగుళ్లను అరికట్టవచ్చునని ఏఓ తెలిపారు. అనంతరం ఏ కోడూరు నందు వర్షాలు చేసిన రైతులకు పాస్ఫరస్ సాల్యూ బలైజింగ్ బ్యాక్టీరియా మరియు పొటాస్ రిలీజింగ్ బ్యాక్టీరియా అను జీవ ఎరువులను రైతులకు ఏవో పంపిణీ చేశారు జీవ శిలీంద్ర నాశకాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని 50% సబ్సిడీతో పొందవచ్చునని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ పవన్ కుమార్ తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రామకృష?, అరాతే పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతులకుపండ్ల తోటల పెంపకం చాలా లాభదాయకం



**దొర్నిపాడు అక్టోబర్ 7 పల్లె వెలుగు న్యూస్** రైతులు సాగు చేసే పంటలతో పాటు పండ్ల తోటల పెంపకం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అని డ్వామా,పి,డి సూర్యనారాయణ అన్నారు ,మంగళవారం దొర్నిపాడు మండలంలోనిచాకరాజు వేముల క్రిష్టిపాడు, దొర్నిపాడు గ్రామాలలో సాగుచేసినకొబ్బరి నిమ్మ తోటలను అదేవిధంగా కంపోస్ట్ ,గోకుల షెడ్లను ఈ కే,వై,సీ పరిశీలించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసే పత్తి ,వరి, జొన్న, సెనగ, ఇతర పంటల సాగుల కన్నా జామా ,నిమ్మ సినీ ,కొబ్బరి, నేరేడు, వంటి వివిధ రకాల పండ్ల మొక్కల పెంపకం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందవచ్చు అని ఆయన అన్నారు, వీటి సాగు కొరకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తుందన్నారు, గ్రామాలలో పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలని ఉపాధి హామీ పథకం ఏపీవో అనీఫా, టీ,ఏ శ్రీనివాసులు,సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో ఏపిడి సాంబశివరావు ఎపిఎం అనీఫా, టీఏ, శ్రీనివాసులు, ఎఫ్ ఏ ఉపేంద్ర, రైతుల పాల్గొన్నారు



# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆదోని ప్రవేట్ (బస్సు) ట్రావెల్స్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి..

## సిపిఎం నాయకుల డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 7** ఆదోని పట్టణంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆదోని ప్రవేట్ (బస్సు) ట్రావెల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్ర గారికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆదోని పట్టణం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ (శ్రీనివాస ట్రావెల్స్) నిర్లక్ష్యంతో బస్సు బోల్తాపడి ప్రయాణికులకు చిన్నచిన్న గాయాలు అయ్యాయని తెలిపారు. బస్సు యజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా నిత్యం ప్యాసింజర్లు ప్రయాణికులు మాత్రమే ప్రయాణించాల్సిన బస్సులో ఓవర్ లోడుతో సరుకులు సరఫరా చేస్తున్న ఆర్టీవో అధికారులు, సేల్ ట్యాక్స్ అధికారుల అలసత్వం నిర్లక్ష్యంతో సరుకులు ఎగుమతి, దిగుమతి చేస్తున్న పట్టి పట్టినట్లుగా ఉంటున్నారని వారు తెలిపారు. శ్రీనివాస ట్రావెల్స్ యాజమాన్యం అయితే పట్టణం నడిబొడ్డున సరుకుల బుకింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు అవైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని వారు తెలిపారు. గతంలో బస్సు వెనుక భాగంలో టూ వీలర్ (స్కూటర్) లాంటివి లోడింగ్ చేసిన వాటిని ఆధారాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు చూపించిన అధికారులు నామమాత్రపు రుసుములతో వేసి చేతులు దులుపుకున్నారని వారు తెలిపారు. ఈరోజు జరిగిన ప్రమాదం అదే బస్సులో ప్రమాదకరపు పేలుడు పదార్థాలు లాంటివి ఉండి ఉంటే ప్రజలకు ఊహకు అందని ప్రమాదం జరిగి ఉండేదని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమాన్యం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# భారతదేశానికి రామాయణం పరిచయం చేసిన వ్యక్తి వాల్మీకి మహర్షి

## ఆలూరు ఎమ్మెల్యే బుసినేని విరుపాక్షి



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 7** భారతదేశానికి రామాయణాన్ని పరిచయం చేసిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఆలూరు ఎమ్మెల్యే విరపాక్షి అన్నారు మంగళవారం ఆలూరు పట్టణంలో వాల్మీకి జయంతి సందరరేగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేశారు ఆలూరు బుసినే విరుపాక్షి ,ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం వాల్మీకులకు మాత్రమే దేవుడు కాదని అందరికీ దేవుడు అని ఆయన్ను స్మరించుకున్నారు, భారతదేశానికి రామాయణం పరిచయం చేసిన మహానుభావుడు మన శ్రీ వాల్మీకి మహర్షి గారు అని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ,వాల్మీకి సోదరులు, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆలూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, %దీఎ=% అభిమానులు పాల్గొన్నారు

# పెద్దకడుబూరు మండలంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు







**- మనిషి ఎలా జీవించాలో, మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి...**

**- వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పించిన వాల్మీకి సోదరులు, రాజకీయ నేతలు...**

**- వైసీపీ నేతలు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామలింగారెడ్డి, హనుమాపురం పూజారి ఈరన్న...**

**- టీడీపీ నేతలు రామాకాంత్ రెడ్డి, మల్లికార్జున, గవిగట్టు మల్లికార్జున...**

**పెద్దకడబూరు మండలం (పల్లె వెలుగు న్యూస్) అక్టోబర్ 07 :-** ప్రపంచ మానవాళికి పరమ పవిత్రమైన రామాయణ మహా గ్రంథాన్ని అందించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందరరేగా వాల్మీకిని స్మరించుకుంటూ ఆదికవి వాల్మికి జయంతిని పురస్కరించుకుని, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందరరేగా పెద్దకడబూరు మండల పరిధిలో గల వివిధ గ్రామాలలో మంగళవారం ప్రజలు, బోయ వాల్మీకి సోదరులు వాల్మీకి విగ్రహాల దగ్గర ప్రత్యేక అలంకరణ చేసి, మంగళ హారతులతో, బ్యాండు భాజలతో, డీజే పాటలతో గ్రామాలలో పురావిధుల గుండా ర్యాలీ చేపట్టి మహర్షి నినాదాలతో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని టీడీపీ, వైసీపీ ప్రధాన రాజకీయ నేతలు పెద్దకడుబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామలింగారెడ్డి, హనుమాపురం పూజారి ఈరన్న మరియు టీడీపీ నాయకులు రామాకాంత్ రెడ్డి, మల్లికార్జున, గవిగట్టు మల్లికార్జున లు వాల్మీకి విగ్రహంను దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాజకీయ నేతలకు వాల్మీకి సోదరులు శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. టీడీపీ, వైసీపీ నేతలు మాట్లాడుతూ మండల ప్రజలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు... మానవతా విలువలను బోధించిన మహర్షి వాల్మీకి అని “రామాయణం” రూపంలో ప్రపంచానికి శాశ్వత గ్రంథాన్ని అందించారని గుర్తుచేయారు. ఆయన చూపించిన ధర్మమార్గం మనందరికీ నిత్య ప్రేరణగా నిలుస్తుందని, ఈరోజు ఆ మహర్షి జయంతి సందరరేగా వాల్మీకి మహర్షికి శతకోటి ప్రణామాలు చేశారు...మనిషి ఎలా జీవించాలో, మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర అయినా రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేళ... ఆ మహనీయుడిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు “రామాయణం” భారతీయ సంస్కృతికి మార్గదర్శక గ్రంథంగా నిలిచిందని, సత్యం, ధర్మం, న్యాయం వంటి విలువలను సమాజానికి అందించిన ఆయన బోధనలు యుగయుగాలపాటు మనకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. రామాయణ రచన ద్వారా మానవ బంధాలను, ఆదర్శమైన రాజకీయ పాలన గురించి ఎన్నో విషయాలు ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి అని హితవు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు మొట్రూ రామాంజి, శాంతప్ప, రామాంజి, తలారి అంజి, ఉసెని, మొట్రూ ఈరన్న, ఓబులేసు, మబ్బు ఆంజనయ్య, తలారి బాబు, హనుమంతు, ఎర్రన్న,నాగరాజు, ఈరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించండి

## వైద్యాధికారి విజయ వర్ధన్ రెడ్డి




**బద్వేల్, అక్టోబర్ 7 (పల్లె వెలుగు )** ప్రజలకు శుభ్రతపై అవగాహన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం వల్లన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తొట్టిగారిపల్లి వైద్యాధికారి విజయవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె పిహెచ్సిలో మంగళవారం ఆశ మీటింగ్ సిహెచ్ఓ చంద్రావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు లార్వా, ఫీవర్ ఇంటింటి సర్వేలు నిర్వహించాలన్నారు . లార్వా వల్లనే జ్వరాలు వస్తున్నాయ్ అన్నారు. దోమ పుట్టకూడదు , దోమ కుట్టకూడదు అన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టి తాగాలి అన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్, అబెట్ ,బ్లీచింగ్ చల్లాలన్నారు . ప్రతి పాఠశాలలో శుభ్రత, శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలె సంపూర? రక్షణ అన్నారు . వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎటువంటి జ్వరాలు వచ్చిన వెంటనే పీహెచ్సీకి పంపాలని ప్రతినిత్యం ఆరోగ్య సేవలను అందించాలన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొన్నారు

# న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం..!

**పాణ్యం, అక్టోబర్ 7, పల్లె వెలుగు:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై కోర్టులో న్యాయవాది చెప్పుతో దాడి చేయడం కుల వ్యవస్థకు నిదర్శనమని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టరు.ఈ సందరరేగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు పై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం భారత పార్లమెంటుపై ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే కావున ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన లాయర్ ను వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పెరుగు శివకృష? యాదవ్, వెంకటాద్రి,కడియం సాంబశివుడు,ప్రతాప్, శ్రీనివాసరావు,ఏసన్న రాజా,సుబ్బయ్య చెన్నయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక మార్కులు సాధించిన వరలక్ష్మికి 5000 ఆర్థిక సహాయం

**దొర్నిపాడు అక్టోబర్ 7 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం,జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గత ఏడాది జరిగిన ఎస్ఎస్ఎస్సి పరీక్షలలో అధిక మార్కులు సాధించిపాఠశాల టాపర్గా నిలిచినఏం,వరలక్ష్మి అనే విద్యార్థినికి మంగళవారం వినూత్న అగ్రోటెక్ ఎల్.ఎల్. పి సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి తెలిపారు,ఈ సందరరేగా కంపెనీ డీజీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూస్కూల్ టాపర్ గా నిలిచిన వరలక్ష్మికి అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తామని గతంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారికి ఈ ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ. ఎస్. ఎం పట్నం మోహన్ కుమార్,ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీ ఈశ్వరమ్మ పాఠశాల సిబ్బంది విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# నాపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం.!

## ప్రజల సమక్షంలో నిరూపించాలి

## -వైసిపి ప్రభుత్వంలోగానీ కూటమి ప్రభుత్వం లోగానీ ఒక్క రూపాయి తీసుకోలేదు.

## ఎలాంటి కాంట్రాక్ట్ పనులు ఎవరూ నాకు ఇవ్వలేదు

## -మండల జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల అక్టోబర్ 7( పల్లె వెలుగు)** నాకు 5 లక్షల రోడ్డు కాంట్రాక్టు ఇస్తే దాన్ని 50 వేలకు అమ్ముకున్నానని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయడం బాధాకరం అని మండల జనసేన నేత లక్ష్మయ్య పోరుమామిళ్ల పట్టణంలోని గాంధీ బొమ్మ సర్కిల్ లో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం, మండల అభివృద్ధి కోసం, సమస్యల మీద నేను పోరాటం చేస్తూఉంటే తట్టుకోలేక నాపై అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. నేను ఈరోజు వరకు ఎవరి దగ్గరనుంచి ఎలాంటి కాంట్రాక్టు వర్క్ తీసుకోలేదని, అడగలేదని, ఎవరు కూడా నాకు ఎలాంటి వర్క్ ఇవ్వలేదని అన్నారు. సమస్యలు ఎత్తి చూపినందుకు నాపై ఏదోఒకటి మాట్లాడి బురద చల్లాలి కాబట్టి ఇలా అడ్డదిడ్డాలుగా అబద్ధాలు మాట్లాడి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపై ఆరోపణలు చేసిన వారు నిరూపించాలి అన్నారు. నాకు రోడ్డు వర్క్ ఇచ్చినట్లు దాన్ని నేను 50 వేలకు అమ్ముకొన్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గాని ఎలాంటి కాంట్రాక్టులు తీసుకోలేదు, ఎవరి వద్ద నుంచి ఒక చిల్లి గవ్వ కూడా నాకు అందలేదు అన్నారు. 50వేలు తీసుకున్నట్లు నిరూపిస్తే గాంధీ బొమ్మ సెంటర్లో ముక్కు నేలకు రాస్తానని లక్షుమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు వెంకటసుబ్బయ్య, శెట్టి రామ్మోహన్, సిద్దయ్య, ప్రసాద్, వెంకటేష్, శెట్టి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో ఎంతో మేలు.



**మహానంది, పల్లె వెలుగు** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు,రైతుల వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, వ్యవసాయ కమిటీ చైర్మన్ నూలు వెంకటరంగయ్య,బిజెపి మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ దొంత సుబ్రహ్మణ్యం, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు ఎర్రగుంట్ల బాబు, పోలిశెట్టి సుంకయ్య,హరి ప్రసాద్ రెడ్డి,జనసేన నాయకులు మహేశ్వరయ్య, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.



## గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల్లో తనిఖీ కార్యక్రమంలో భాగంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనాలను వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు అధిక లోడుతో వస్తున్న వాహనాలను గుర్తించివాటికీ ఇన్సూరెన్స్, వాహనం నడిపే వ్యక్తికి లైసెన్సు కచ్చితంగా ఉండవలెను, వాహనానికి సంబంధించిన పొల్యూషన్ పత్రము, మద్యం సేవించి వాహనం నడిపిన, కాలం చెల్లిన వాహనాలకు రోడ్డుపై తీసుకువచ్చి వాటిని ప్రయాణం సాగిస్తే అలాంటి వాటిని గుర్తించి కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తాం, అదేవిధంగా వాహనం నడిపి మోటార్ సైకిల్ పై వెళ్లే వారికి హెల్మెట్ ధరించి ఉండాలి, ప్రభుత్వ ఆదేశాలు నిర?యించిన సరైన కరపత్రాలు లేని పలువురికి ఆన్లైన్ ద్వారా చలనాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడివేముల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



## స్థానిక సంస్థల ఎన్నికలలో డిపాజిట్ కూడా దక్కదని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 07** స్థానిక సంస్థల ఎన్నికలలో డిపాజిట్ దక్కదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు అని మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో చిట్యాల బ్లాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుదర్శన్ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి రఫీ, దండ వెంకటేశ్వర్ రెడ్డి, తక్కలపల్లి రాజు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి వారు చేసింది ఏమీ లేదని కెసిఆర్ తెలంగాణ కోసం కాపలా కుక్కలాగా ఉంటానని దళితునీ ముఖ్యమంత్రి చేస్తానని తానే ముఖ్యమంత్రి అయి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి తెలంగాణను దోచుకొని లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి వేల లక్షల కోట్లు కాజేసి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని తెలంగాణ అంతట దళితులకు దళిత బంద్ ప్రతి ఇంటికి పది లక్షలు ఇస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, కనీసం రేషన్ కార్డు కలిగి ఉండి కుటుంబంలో ఉన్నటువంటి కొడుకు బిడ్డలను రేషన్ కార్డులో నమోదు చేసుకోవడానికి ఆన్లైన్ అవకాశం ఇయ్యని మీరు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు అని ఇంటింటా తిరుగుతూ దృత్పచారం చేయడం సిగ్గుచేటు అని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతుబంధు తో పాటు రెండు లక్షల రూపాయల రుణము ఏకకాలంలో మాఫీ చేసినటువంటి ఘనత రేవంత్ రెడ్డి సర్కార్దని వారన్నారు అంతే కాకుండా మహిళలకు ఉచిత బాసు సౌకర్యం, 500 రూపాయలకే ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్తు రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, ప్రతి రైతుకు ధాన్యంపై 500 రూపాయల బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పలేనన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నటువంటి ప్రభుత్వంపై బురద జల్లడం సరియైనది కాదని ఈరోజు కాంగ్రెస్ పార్టీని హేళన చేస్తున్నటువంటి మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి రెండు దఫాలుగా ఎమ్మెల్యే ఒకదప్పా ఎమ్మెల్సీ పదవులు అనుభవించి ఈరోజు కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని హేళన చేయడం సరైనది కాదని తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ఈరోజు ప్రభుత్వాన్ని హేళన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్, కట్టంగూరు రవీందర్ రెడ్డి, పులి మహేందర్ రెడ్డి,లింగారావు, శివారెడ్డి, గ్రామల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా వాల్మీకి జయంతి

### భారతీయ సనాతన ధార్మిక స్థాపన వాల్మీకి మహర్షిదే... రామాయణం ఆచరిస్తే పగలు, ప్రతీకారాలు ఉండవు.. జయంతి వేడుకలకు హాజరైన సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప



**హొళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 07** భారతీయ సనాతన ధార్మిక స్థాపన మహర్షి వాల్మీకి ద్వారా జరిగిందని, ఆయన జీవితం ఆదర్శనీయమని వాల్మీకి సంఘం నాయకులు అన్నారు.మండలంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి వేడుకలను హొళగుంద, గజ్జెహళ్ళి, ఇంగళదహాల్, పెద్దహ్యాట్ట, ఎల్లార్తి, వందవగలి, పెద్ద గోనెహాల్ తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందరరేగా వాల్మికి మహర్షి విగ్రహాలకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గజ్జెహళ్ళిలో వాల్మీకి మహర్షి చిత్రపటానీ ఊరేగింపు చేశారు. అనంతరం వాల్మీకి సభ్యులు మాట్లాడుతూ ధర్మం, సత్యం, సోదరభావం, ప్రజాపాలన రామాయణంలో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తాయన్నారు. ఈ గ్రంథానికి వాల్మీకి రూపకర్త అని అన్నారు. మనిషి పుట్టుకతోనే పితృరుణం, దేవరుణం, ఎళీళీషి రుణం ఉంటాయని, ఎళీళీషికి ఎంత రుణపడి ఉండాలో సనాతన ధర్మం వివరిస్తుందన్నారు. మానవుడు ఎళీళీషికి పుట్టుకతోనే రుణపడి ఉండాలన్నారు.అలాంటి ఎళీళీషిల్లో రామాయణ రూపకర్త వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణం కేవలం ఒక కావ్యం కాదని, మానవ జీవితానికి దిక్సూచి లాంటిందని అన్నారు. రామాయణాన్ని ఆచరిస్తే సమాజంలో పగలు, ప్రతీకారాలు, ద్వేషాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి



**పల్లె వెలుగు రాయదుర్గం ఇన్చార్జ్ ఆంజనేయులు** రాయదుర్గం తాలూకాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో వాల్మీకి జయంతిని జరుపుకోవడం జరిగింది ఆయా గ్రామాల్లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి చిత్రపటంతో ఊరేగింపు చేయడం జరిగింది ఈ సందరరేగా రాయదుర్గం పట్టణంలో వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండికిష్టప్ప ఉపాధ్యక్షుడు మల్కన ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు పాల్గొని పట్టణంలోని బస్టాండ్ వద్ద గల వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బళ్లారి రోడ్డులో గల ఎన్టీఆర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందరరేగా ఎమ్మెల్యే కాల్వ మాట్లాడుతూ వాల్మీకులను బోయ లను ఎస్టి కులంలో చేర్చేందుకు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు లతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆయన అన్నారు

## హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

### ఎస్సై బి అశోక్

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 07** మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్కిశాల గ్రామానికి చెందిన అప్పం రాజ్ కుమార్ అనే నిందితునికి తల్లి ని చంపిన కేసులో,గౌరవ శ్రీ సిహెచ్ రమేష్ బాబు డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి, భూపాలపల్లి జీవితఖైదు తో పాటు వంద రూపాయలు జరిమానా విధించారు. నిందితుడు అయిన రాజ్ కుమార్ తనతల్లి అయిన అప్పం సమ్మక్క ను తన తోడబుట్టిన తమ్ముళ్లు మంచిగా చూసుకుంటుంది, తనని చంపితే తన ఆస్తి వస్తుంది మొత్తం తనకు వస్తుందనే ఉద్దేశంతో చాలా సార్లు కొట్టడం,ఆస్తి విషయాలను మనసులో పెట్టుకొని తల్లిపై ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో రోకలి బండతో కొట్టి చంపే ప్రయత్నం చేయడం జరిగింది" అని అతని తమ్ముడు అప్పం అశోక్ కుమార్ పిర్యాదుతో ఎస్సై బి. అశోక్ కేసు నమోదు చేయాగ,దర్యాప్తు చేపట్టి నిందితున్ని కోర్టులో హాజరు పర్చగా, ప్రస్తుత చిట్యాల సి.ఐ. డి.మల్లేశ్ పరిశోధన చేసి పూర్తి ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. న్యాయస్థానం లో సాక్ష్యధారాలు పరిశీలించి, నిందితుడుకి శిక్ష ని ఖరారు చేసారు. ఎ.శ్రీనివాస్, పిపి, జి.వెంకన్న, %గూూ×%, లాయిజన్ అధికారి, %జష్ర%.జ్యోతి, %ఛూ% యొక్క %భ్రూజ% 81. రేగొండ, సెషన్స్ కోర్టు %జణూ% సాక్షులను ప్రవేశపెట్టడంతో నేరం ఎళీళీజువుకాగా మెజిస్ట్రేట్ నిందితుడు అప్పం రాజ్ కుమార్ కు జీవిత ఖైదు తో పాటు వంద రూపాయల జరిమానా ఈశిక్ష ఖారారు చేసారు. శిక్ష పడటం కి కృషి చేసిన అందరినీ %ఙూ% సంపత్ రావు మరియు జిల్లా ఎస్.పి. శ్రీ కిరణ్ కారె,ఐ.పి.ఎస్. గారు అభినందించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి:** పరమ పూజ్యమైన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో మంగళవారం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి మాసం పౌర?మి రోజున ఒంటిమిట్ట రామాలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో సీతారాములను పట్టు వస్త్రాలు, పూలమాలలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ సీతారాముల కల్యాణాన్ని వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇలా ప్రతి పౌర?మినాడు సీతారాముల కళ్యాణం నిర్వహించడం వల్ల ప్రజలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని, సకల జీవరాసులకు మేలు చేకూరుతుందని వేదపండితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యులు, అధిక సంఖ్యలో శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## మానవుని మనుగడకు అడవులు ఆధారం.




**రుద్రవరం. పల్లె వెలుగు :**మానవుని మనుగడకు అడవులు ఆధారమని చలమ రేంజి పెద్ద కంబ లూరు సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూడిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీన, ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల, సబ్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, చలమరేంజ్ ఆఫీసర్ ఉదయ దీప్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2 నుంచి 8 వ తేదీ వరకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చెలమ రేంజ్ రుద్రవరం మండలం లోనీ మహాదేవపురం, ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. అలాగే అడవికి దగ్గర్లో వున్న గ్రామ ప్రజలకు ప్రసంగాల, పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అటవీ మరియు వన్యప్రాణుల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు, అడవులుమరియు వన్యప్రాణుల ప్రాధాన్యత గురించి మరియు మానవుని మనుగడ కోసం అడవులు, వన్యప్రాణులు చాలా అవసరమని విద్యార్థిని విద్యార్థులతో గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రామారావు, నాగప్ప పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు బొప్ప యువరాజు అన్నారు. మంగళవారం కూటమి ప్రభుత్వము మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే పేదలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసినది అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను ప్రభుత్వము అమలు చేస్తుందన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనరసింహుడు, శెట్టి పెద్దన్న రెడ్డిపల్లి మహానంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు....

### వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పిస్తున్న గ్రామస్తులు.



**రుద్రవరం .పల్లె వెలుగు :** మండల పరిధిలోని చిన్న కంబలూరు గ్రామంలో బోయలు వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక చెన్నకేశవ స్వామి గుడిలో వాల్మీకి జయంతి సందరరేగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపును నిర్వహించి గ్రామస్తులకు భోజన సౌకర్యాన్ని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి గ్రామ కమిటీ సభ్యులు తలారి బుచ్చన్న గారి చంద్ర, తలారి వెంకట్రాముడు, బాల లింగమయ్య, నీరుకట్టు కిట్టు , పలువురు బోయలు, మహిళలు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలి






**మహానంది, పల్లె వెలుగు** వన్య ప్రాణుల సంరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చలమా సెక్షన్ ఆఫీసర్ జి విజయవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, వన్యప్రాణుల జీవన విధానం, వాటి సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆయ ఆయన మాట్లాడుతూ.. పర్యావరణం బాగుండాలంటే చెట్లను పెంచడం, అడవులను కాపాడుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల్య దశ నుండే అడవుల పెంపకం వంటి వాటిపై అవగాహన పెంచుకొని తర్వాతి తరానికి వాటిని అందించి వన్యప్రాణులను కాపాడుకోవాలన్నారు. వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని అని తెలిపారు.వన్యప్రా ణులు, అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు వన్యప్రాణుల వారోత్సవం కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, గాజులపల్లె బీట్ ఆఫీసర్ కె. మద్దిలేటి స్వామి, ఉపాధ్యాయులు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



## సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం

**కొత్తపల్లి – :** గ్రామాభివృద్ధికోసం సొంత ఆదాయ వనరులు సమకూర్చుకొనుటపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ మేరి, ట్రైనర్లు పార్థసారథి, చిన్నస్వాములు గ్రామ పంచాయతీలలో సొంత వనరులను పన్నులు. సేవాచార్జీలు, అద్దెలు, లీజులు, రుసుములు వంటి స్థానిక వనరుల నుండి స్వయంగా ఏలా ఆదాయాన్ని సేకరించాలన్న విషయాలను డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సర్పంచులకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి అధికారి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.



# శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**నందవరం, పల్లె వెలుగు అక్టోబర్ 7** నందవరం మండల పరిధిలోని మండల కేంద్రమైన నందవరం, మాచాపురం తదితర గ్రామాలలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలను మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. నందవరం తహశీల్దార్ కార్యాలయం తోపాటు స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జై భజరంగ్ దళ్ కార్యాలయంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది, విశ్వహిందూ పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాలలో శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఆ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన నందవరం గ్రామంలోని శ్రీ రామస్వామి దేవాలయంలో గ్రామంలోని హిందువులు, వాల్మీకి సోదరులు ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలోని శ్రీ సీతారాముల వారికి, శ్రీ వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి స్వామివారికి నైవేద్యం తీసుకువచ్చి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామంలోని అన్ని దేవాలయాలకు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ మహేష్ ఆర్ ఐ రాఘవేందర్ రెడ్డి, సర్వేర్లు వీఆర్వోలు తలారి గ్రామంలోని భక్తులు, ప్రజలు, వాల్మీకి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయంలో పర్గత్ దివస్



**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా పోలీసు కార్యాలయంలో నేడు పర్గత్ దివస్ సందరరేగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికీ ప్రేరణ. ఆయన ఆచరించిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను మనమందరం జీవితంలో అనుసరించాలి. ఈ కార్యక్రమంలో, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి పోతే తెలుస్తుంది ప్రజలలో స్పందన...

**అధికార పార్టీకి స్థానిక ఎన్నికలు పెట్టే చిత్తశుద్ధి లేదు...**

**కాంగ్రెస్ బాకీ కార్డుతో కాంగ్రెస్ పునాదులు కదులుతున్నాయి..**

**ప్రభుత్వం ప్రతివిమర్శలు చేయడం కాదు ఆత్మ పరిశీలన చేసుకోవాలి... మాజీ ఎమ్మెల్యే గండ్ర...**

**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆనాడు ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి రోజులు లెక్కపెట్టి చూస్తే దాదాపుగా 660 రోజులు అయ్యింది. ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయింది ఒక్కసారి వాళ్ళు ఇచ్చిన హామీలను గుర్తు చేద్దామని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారి పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గం లో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను కలిసి కాంగ్రెస్ బాకీ కార్డు ఇస్తూ వివరిస్తూ వారిని చైతన్య పరిచే దిశలో మేము పని చేస్తుంటే వాళ్ళ పునాదులు కదులుతాయనే భయంతో ఈ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నకు ప్రశ్న సమాధానం ఇస్తూ ఏదో డోఖా కార్డుల పేరుతో కొత్త రాజకీయం మొదలు పెట్టారు. మేము ఏమైనా లేనివి ఇవ్వమని చెప్పుతున్నామా మీరు 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు మంచి చేసిందా,చేడు చేసిందా అనేది వాస్తవం తెలుసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు సెక్యూరిటీ లేకుండా ప్రజలలోకి రావాలి. రాబోయే 38 నెలలు వీళ్ళు అధికారంలో ఉంటారు కావచ్చు. ఈ 38 నెలలు వీళ్ళ నీడలాగ వెంటాడుతూనే ఉంటాం. పదేండ్లలో డోఖా చేస్తే తెలంగాణ రాష్ట్రం యొక్క ముఖ చిత్రం ఈ విదంగా ఉండదు. భూపాలపల్లి చిన్న గ్రామం నేడు జిల్లా స్థాయికి వచ్చింది. మారుమూల జిల్లా అయిన ఇక్కడ మెడికల్ కాలేజ్ వచ్చింది, ఇంటింటికి నీళ్లు వచ్చిన్నాయి, పెన్షన్స్ వచ్చినాయి అనేక అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగినయి. కేసీఆర్ మాట చెప్పి ఎన్ని రోజులు నడుపుతారు ఈ ప్రభుత్వాన్ని. కనీసం యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్యమంత్రి అని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు పెట్టాలంటే బయపడుతున్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదాలో మాకు ప్రశ్నించే హక్కు ఉంది దానికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది అని గుర్తు చేశారు.



# రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ దే.

**హామీలను మరిచి అందిన కాడికి దోచుక తిన్నది ఎవరో ప్రజలకు తెలుసు.**

**అప్పులకు వడ్డీలు కడుతూ,ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.**

**ఈ 20నెలలు బిఆర్ఎస్ నాయకులు ప్రజాక్షేత్రంలో ఎందుకు తిరుగలేదు.**

**ఇప్పుడు ఎలక్షన్ల ముందు మీరు ఎన్ని వేషాలు వేసిన ప్రజలు మీ మాయలో పడరు.**

**రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం, నియోజకవర్గాన్ని గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు దోచుక తిన్నది ప్రజలు జీవితాంతం మర్చిపోరు.**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**

**రామకృష్ణాపూర్(టీ), టేకుమట్ల గ్రామాలలో బిఆర్ఎస్ ఖా డోఖా కార్డుల పంపిణీ.**





**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ తల్లి సోనియమ్మ మిగులు రాష్ట్రాన్ని మనకి అప్పజెప్పితే,10 ఏళ్లలో కెసిఆర్ కుటుంబ,బిఆర్ఎస్ నాయకులు ప్రజా సంక్షేమాన్ని మరిచి అందిన కాడికి దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి గత ఎన్నికల్లో ప్రజల చేతిలో తిరస్కరించబడ్డరని,అప్పులకుప్పగా ఉన్న రాష్ట్రానికి ఒకపక్క వేల కోట్ల వడ్డీలు కడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం క ృషిచేస్తూ ఒక్కొక్క హామీని అమలు పరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని రామక ృషా?పూర్(టి ) గ్రామ శాఖ అధ్యక్షులు కొడగానీ నవీన్, టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఖా డోకా కార్డులు పంపిణీ కార్యాక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం,నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబం ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా ప్రజా సంపాదన దోచుకున్నారు . పదేళ్ల పాలనలో రాష్ట్ర సంక్షేమాన్ని మరిచి ప్రక ృతి సంపదను,ప్రజా సంపదను అందిన కాడికి దోచుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు చిత్తుగా ఓడిస్తే, టిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులకు వడ్డీలను కడుతూ,మరో పక్క ప్రజాసంక్షేమాన్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకి ఇచ్చి అమలు చేయకుండా మరచిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి వివరించారు. అలాగే ఈ రెండేళ్లు ప్రజలకు దూరంగా ఉంటూ,ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో ప్రజల ఓట్ల కోసం బాకీ కార్డులు పంచుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లారా పది సంవత్సరాల పరిపాలనలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో అది మీకు తెలుసు,ప్రజలకు తెలుసు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మాటలు నమ్మి వారి మాయలో పడకండి అని మండల ప్రజలకు కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల పరిపాలనలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమిటో తెలుసుకోండి దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్నాడు చేయలే. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్నాడు ఇయ్యలే. రైతులకు రుణ మాఫీ చేస్తాను అన్నాడు చేయలే. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్నాడు ఇయ్యలే. ప్రతి దళితునికి దళిత బంధు ఇస్తానన్నాడు ఇయ్యలే. ఒక కొత్త రేషన్ కార్డు కూడాపంచలే. గ్రూపు వన్ ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలే. పేపర్ లీక్ చేసి ప్రజలను మోసం చేసిండు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానని ఇవ్వలే. కాలేశ్వరం లో అవినీతి. గొర్రెల స్కీమ్ లో అవినీతి. ఫోన్ ట్రాఫింగులు. ఇలా చెప్పుకుంటూ పోతే వోడవనిది బిఆర్ఎస్ పార్టీ బాగోతం. ఇక మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి కాంగ్రెస్ లో గెలిచి అభివ ృద్ధి పేరుతో తన ఆస్తులు కాపాడుకోవడానికి బి ఆర్ఎస్ పార్టీలో చేరి ఈ నియోజకవర్గానికి ఏమి అభివ ృద్ధి చేసిండనీ ప్రజలంతా అడుగుతున్నారు. దీనికి మీ సమాధానం చెప్పాలని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల లోపల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ తెలంగాణ ప్రభుత్వంచేసినటువంటి పనులుఏమి చేసిందో ప్రజలకు వివరిస్తూ, . రెండు లక్షల రుణమాఫీ. 200 యూనిట్ల ఉచిత కరెంటు. ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు కొత్తవి. సన్న బియ్యం. విద్యార్థులకు నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చినం. కాలేజీలు, స్కూల్ డెవలప్మెంట్. హాస్పటల్ డెవలప్మెంట్. 10 లక్షల ఆరోగ్యశ్రీ. బిఆర్ఎస్ పార్టీ కబ్జా చేసిన చెరువులు కుంటలు హైడ్రా ద్వారా బయటికి తీయడం ఇలాంటి పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకెన్నో ఎన్నెన్నో చేసింది అన్నారు. మా ప్రజా ప్రభుత్వం 20 నెల్ల లో ఇన్ని పనులు చేస్తే. 10 సంవత్సరాల పరిపాలనలో మీరు చేసింది ఎమ్మెల్యేలు ఎంపీలు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అని అన్నారు. మేము చేయలేని పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందనే కండ్ల మంటతోనే ఇలాంటి దొంగ మాటలు చెప్పి మళ్లీ రోడ్ల మీదకి వస్తున్నారు వీరిని ఎవరు నమ్మకండి నమ్మితే మళ్లీ మోసపోతాము అని మండల ప్రజలకు సతీష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరిధి ఇన్చార్జీలు. మాజీ ప్రజా ప్రతినిధులు. అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు. మండల కమిటీ నాయకులు. జిల్లా కమిటీ నాయకులు. యువజన కాంగ్రెస్ నాయకులు. పాల్గొన్నారు.



# సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం, దేశ న్యాయవ్యవస్థను అవమానించినట్టే - ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష డిమాండ్.

**ప్రొద్దుటూరు: అక్టోబర్ 7 పల్లె వెలుగు** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామక ృష్ణ గవాయ్ గారిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్ ను తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలోని ఈ దుర్మార్గక చర్య అత్యంత అవమానకరంగా ఉందని, అది సకల ప్రజల న్యాయవ్యవస్థపై అవగాహనను కలిగిస్తోందని ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలో ముఖ్య న్యాయ అధికారికి రక్షణ లేక పోయిన సంఘటన దేశం మొత్తానికే సంకేతంగా నిలవొచ్చు. ఈ ఘటన దళితుల వర్గం, ఇతర బలహీన వర్గాల పట్ల ఉన్న అసమానత్వ సమస్యలను మరింత తీవ్రం చేయొదని, రాజ్యాంగంలో కోరిన సమానత్వం అంబేద్కర్ సిద్ధాంతం సరిగ్గా అమలు కావాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఇరాన్ భాష చెప్పారు. అంతేకాక, సామాజిక భద్రత, కులంతో మతంతో సంబంధించి జరిగే ఇలాంటి దురద ృష్టకర సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని, నిర్లక్ష్యానికి వీలు ఇవ్వకూడదని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు వర్గ సమస్యలపై న్యాయవాదులు, పౌర సంఘాలు, ప్రజాసంఘాలు సంకల్పంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాకేష్ కిషోర్‌ను చట్టరీత్య చర్యలు తీసుకోవాలనీ ఇరాన్ భాష డిమాండ్ చేశారు.






# గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసును చేదించిన ఆత్మకూరు టౌన్ పోలీసులు.



**పల్లె వెలుగు నంద్యాల ఆత్మకూర్.** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రహమత్ నగర్ నందు నిన్నటి దినం రాధా అను ఆమె ఉదయం 10 గంటలకు ఇంటి దగ్గర నుంచి బ్యాంకుకు వెళ్లి తిరిగి 12 గంటలకు ఇంటికి వచ్చేసరికి తన కూతురు కేదారేశ్వరి వయసు 16 సంవత్సరాలు, తన మేనకోడలు మంజుల వయసు 14 సంవత్సరములు, ఇంటి దగ్గర కనిపించడం లేదని ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలతో మరియు ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ సూచనలతో ఆత్మకూరు పోలీసులు వెంటనే ఆత్మకూరు బస్టాండ్ సి సి కెమెరాలును పరిశీలించి వారి చెప్పిన అనుమానిత వ్యక్తి ఫోన్ లొకేషన్ మేరకు నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ లో చెక్ చెయ్యడం జరిగింది. అనంతరం కర్నూలు రైల్వే స్టేషన్ నందు మరియు వారు ట్రైన్ లో డోన్ కి వెళ్లారని అనుమానంతో తర్వాత డోన్ టౌన్ రైల్వే స్టేషన్లో డోన్ సిఐ కి తెలియజేసి చెక్ చేయడమైనది. రాధా అనే ఆమె ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు గర్ల మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది. సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు రాత్రి 11 గంటలకు హైదరాబాద్ బస్టాండ్ లో ఉన్నారని తెలిసింది. ఆత్మకూరు టౌన్ కి చెందిన కొందరు హైదరాబాదులో పనిచేస్తున్నటువంటి వారితో మాట్లాడి వారిని వెంటనే బస్టాండ్ కి వెళ్ళమని బస్టాండ్ లో చెక్ చేయించగా వారు బస్టాండ్ లో కనిపించడం జరిగింది. వెంటనే ఇన్స్పెక్టర్ డయల్ 100 కి ఫోన్ చేయించి పోలీసు ద్వారా వారిని పట్టుకుని వారిని బస్టాండ్ లో ఉన్నటువంటి అవుట్ పోస్ట్ నందు ఉంచడమైనది. వెంటనే ఆత్మకూరు నుంచి బయలుదేరి హైదరాబాదుకు వెళ్లి మిస్సింగ్ అయిన బాలికలను తీసుకుని హైదరాబాద్ నుంచి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారి యొక్క స్టేట్మెంట్ను రికార్డ్ చేసి వారి తల్లిదండ్రులకు వారి బాలికలను అప్పగించడమైనది .కేసు నమోదు చేసిన 10 గంటల వ్యవధిలో ఇద్దరు బాలికలను హైదరాబాదులో గుర్తించి వారి పిల్లలను వాళ్లకు అప్పచెప్పినందుకు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మిస్సింగ్ అయిన బాలికలను కనిపెట్టి వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు ఆత్మకూరు టౌన్ పోలీసు అధికారులను వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆత్మకూరు డిఎస్పి అభినందించడం జరిగింది.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 7** ఎమ్మిగనూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వాల్మీకి సోదరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి, ఎమ్మిగనూరు పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుట్టా రేణుక ఆదేశాల మేరకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయరాజు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి సందరరేగా వాల్మీకి నాయకులు, వాల్మీకి సోదరులతో కలిసి భారీ బైక్ ర్యాలీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గరకు చేరుకొని బయలుదేరారు వాల్మీకి మహర్షి జయంతి సందరరేగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో ఘనంగా భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా బుట్టా రేణుక స్వయంగా భోజనాలను వడ్డించారు బుట్టా రేణుక మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన ఆదికావ్యం రామాయణం సత్యం, ధర్మం,న్యాయం వంటి విలువలను మానవాళికి బోధిస్తుంది. శ్రీరాముడి ఆదర్శ జీవితం,ఆయన కర్తవ్యనిష‘, కుటుంబ బంధాలు,రాజధర్మం వంటి అంశాలను ఆయన తన కవిత్వంలో అదుతేంగా చిత్రించారు. వాల్మీకి మహర్షి సాహిత్య కీర్తి యుగయుగాలపాటు నిలిచిపోయేంత గొప్పది. ఆయన స ృష్టి భారతీయ సంస్క ృతి, నీతి, నైతిక విలువలకు మార్గదర్శకంగా నిలిచింది. అందుకే ఆయనను మహర్షి వాల్మీకి జయంతి రోజున ఎంతో గౌరవంగా జ్ఞాపకం చేసుకుంటారు. వాల్మీకిని బోయలు ఆరాధ్య దైవంగా పూజిస్తారని,మన తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకులను బోయలు అంటారని,బోయలను ఒక్కో రాష్ట్రంలో ఒక్క విధంగా పిలవడం దురద ృష్టమని మన తెలుగు రాష్ట్రాల్లో బోయలను బీసీలుగా, కరా?టక రాష్ట్రంలో ఎస్టీలుగా పిలవడం వాళ్లకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని,నేను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్లో బోయలను ఎస్టిలో చేర్చాలని చెప్పడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దీనిపైన ద ృష్టి ఉంచి వాళ్ల ప్రధానంగా ఉన్న సమస్య బోయలను ఎస్టీగా గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కె ఆర్ మురారి రెడ్డి,ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బిఆర్ బసి రెడ్డి,గోనెగండ్ల మండల అధ్యక్షులు కె.వి.క ృషా?రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి,వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కే. సునిల్ కుమార్,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, వాల్మీకి సోదరులు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ నెంబరు, వార్డు ఇన్చార్జిలు, ఎంపీపీలు,జడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపీటీసీలు,మండల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి,,,

## ఎమ్మిగనూరు వాల్మీకి మహర్షి జయంతి,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 7** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్ ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో వాల్మీకి నాయకులు, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలకు శ్రీరామచరితను అందించిన మహర్షివాల్మీకి.





వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో వినిపిస్తా.
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 07. పల్లె వెలుగు** భవిష్యత్ తరాలకు ఆదర్శ మూర్తి శ్రీరామచరిత్రను అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి అని, వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రస్థావించి వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చేలా క ృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామం పోలేరమ్మ గుడి సమీపంలో మండల వాల్మీకి సంఘం సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చరిత్ర నేటితరం వారు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, ఆదర్శ మూర్తి శ్రీ రాముడు చరిత్రను భవిష్యత్తుతరాలకు అందించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు, వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చాలని తాను పార్లమెంట్ వేదిక ద్వారా మీకోసం పనిచేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం సున్నిపెంట పోలేరమ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ పక్కిరప్ప, దాసరి మల్లికార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అధునాతన సాంకేతిక కేంద్రం సత్వరం యంత్రాలు,తరగతి గదులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి

### ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసే అధునాతన సాంకేతిక కేంద్రం సత్వరం యంత్రాలు, తరగతి గదులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏటిసి ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను ఆదేశించారు.మంగళవారం కాటారం మండలంలోని ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ల్యాబ్‌లలో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. పరికరాలు సకాలంలో అమర్చకపోవడంతో అసంత ృప్తి వ్యక్తం చేశారు.అలాగే పరికరాల ఏర్పాటు విషయంలో ఏర్పడిన సమస్యలను తన ద ృష్టికి తీసుకురాకపోవడంపై ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు.విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్రం నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటించాలని, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని హెచ్చరించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ప్రిన్సిపల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బాణసంచా గోడౌన్లలో భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి చెరుకూరి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైఎస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, అక్టోబర్ 07 పల్లె వెలుగు** బాణసంచా గోడౌన్ల నిర్వాహకులు ఫైర్, భద్రతా నిబంధనలు(సేఫ్టీ మెజర్స్) ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ రూమ్ హాలులో దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలసి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్స్, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్ లలో బాణసంచా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. కమ్యూనిటీ ఓపెన్ ఏరియాలలో క్రాకర్స్ వినియోగించేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో పిల్లలకు టపాసుల వినియోగం, భద్రతపై అవగాహన పెంచాలన్నారు. అలాగే ప్రజలందరూ సేఫ్టీ మేజర్స్ పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖలు ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలన్నారు. అలాగే కమర్షియల్ టాక్స్ అధికారులు అన్ని డివిజన్లోని ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మండల అధికారులతో సమావేశం నిర్వహించి భద్రత ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. అలాగే అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ పర్మిషన్లు తదితర అంశాలపై సడన్ విసిట్లు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ఇల్లీగల్ స్టోరేజ్ పాయింట్లు కనపడితే వెంటనే వాటిని సీజ్ చేసి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే లోకల్ క్రాకర్స్ తయారీ వంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే 102,మెడికల్ క్యాంపులను అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో.. బాణసంచా విక్రయ కేంద్రాలకు పరిమిత సంఖ్యలో అనుమతులు ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో.. ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్,సాయి శ్రీ,చెన్నయ్య జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మా రావు,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ ,మున్సిపల్ కమిషనర్లు, ఫైర్, రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు.దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించిన పోలీస్ అధికారులు.



**శ్రీశైలం అక్టోబర్ 07 పల్లె వెలుగు** ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా %×ఙ% ఆర్.కె రవిక ృష? %ఙూ% గారి ఆధ్వర్యంలో శ్రీశైలంలోని పరిపాలన విభాగం నందు గల మీటింగ్ హాల్ నందు భద్రత ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్, రూట్ బందోబస్తు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవలసిన చర్యలు, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన పికెట్లు మరియు చెక్ పోస్ట్ లు మరియు ప్రధానమంత్రి గారు పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.కె రవికిష? గారితో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారు, గ్రేహౌండ్స్ డిఐజి బాపూజీ గారు, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ ,ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అధిరాజ్ సింగ్ సింగ్ రాణా, ఈ జీ అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర బాబు, ఆత్మకూరు డిఎస్పి రాంజీనాయక్, శ్రీశైలం సీఐ ప్రసాదరావు నంద్యాల జిల్లా సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి అక్టోబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** శాయంపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఓటు చోరీతోనే మూడవ సారి అధికారంలోకి వచ్చారని, తెలంగాణలో ఎనిమిది ఎంపీ సీట్లను సైతం అలాంటి మోసాలకు పాల్పడే గెలిచిందని ఆరోపించారు. ప్రతి గ్రామములో కనీసం 100 సంతకాలు సేకరించాలని అన్నారు. దేశంలో ఓటు హక్కును,ప్రజాస్వామ్య విలువను కాపాడుకునేందుకు ప్రజలంతా కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి.ఎమ్మెల్యే వాల్మీకి మహర్షి ఫోటోని పాలతో కడిగి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అన్నారు. వాల్మీకి మహాకవి విరచిత రామాయణ ఇతిహాసం.. సదా అనుసరణీయం..ఆదర్శప్రాయమన్నారు అఖండ భారతావనికి ఆదర్శప్రాయుడై నిలిచిన.. లోకభిరాముని దివ్యచరితను లోకొత్తరం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని తెలిపారు. క ృషి ఉంటే మనుషులు..రుషులవుతారు..మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట శాయంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 7వ చిన్న నీటి వనరుల గణన పై సమీక్షసమావేశం నిర్వహించిన..... తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్:

**మర్రిపాడు అక్టోబర్ 07పల్లె వెలుగు** ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 7వ చిన్న నీటి వనరుల గణన మన మండలం లో ఆగస్టు నెలలో మొదలైనప్పటికీ పురోగతి తక్కువగా ఉన్నదని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం నిర్వహించిన నీటి వనరుల గణన సమీక్షసమావేశం లో తెలియజేసారు .మర్రిపాడు మండలంలో మొత్తం సుమారు 3000 వరకు చిన్న నీటి వనరులు ఉండగా అందులో ఇప్పటివరకు 1100 మాత్రమే గణన చేసి ఉన్నారని మిగతా వాటిని ఈ వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ఈనెల 15 లోపు ఈ గణన పూర్తి చేయవలెనని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో కవిత,ఏఎస్ఓ.రామ కిషోర్,ఆర్ ఐ.సాయి కుమార్, విఆర్ ఓలు మరియు విఆర్ఏ లు పాల్గొన్నారు.



## ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా అవార్డు పొందిన ప్రభాకర్ ను సన్మానించిన కమిషనర్ బేబీ.

**నందికొట్కూరు అక్టోబర్ 7( పల్లె వెలుగు** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా నందికొట్కూరు మున్సిపాలిటీ కి చెందిన బి ప్రభాకర్ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగినది. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లో ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా అవార్డు పొందిన బి ప్రభాకర్ ను కమిషనర్ ఎస్ బేబీ, మరియు కౌన్సిలర్ చిన్న రాజు , మున్సిపాలిటీ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం నందికొట్కూరు పట్టణంలోనే స్వఛతే కార్యక్రమాలలో పాల్గొనే కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వారి సేవలను ఆమె కొనియాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల స్వఛతే ఏర్పడి ప్రజల రోగాల బారిన పడకుండా నిరంతరం శ్రమించే శ్రమజీవి పారిశుధ్య కార్మికులు అన్నారు. అలాంటి వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం అభినందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడి గా అవార్డు నందికొట్కూరు మున్సిపాలిటీ కి చెందినవారు బి ప్రభాకర్ కు రావడం అభినందించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ డి ఈ, ఏ ఈ మేనేజర్ , ఆర్వో మరియు మున్సిపాలిటీ వర్కర్ భాషిత్, తదితరులు పాల్గొన్నారు.

